## చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని రాజగోపురంలో దుర్గమ్మ దర్శనం నిలిపివేత

**పాపన్నపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
సంపూర్ణచంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏడుపాయల వనదుర్గాభవానీమాత దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు రాజగోపురంలో అమ్మవారి దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామన్నారు. మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే వనదుర్గమ్మ దర్శనం కల్పించనున్నట్లు వారు వెల్లడించారు. సోమవారం ఉదయం 5:30గంటలకు ఆలయ సంప్రోక్షణ అనంతరం వనదుర్గమ్మ దర్శనం యథావిధిగా కొనసాగుతుందని, ఈవిషయాన్ని భక్తులు గమనించగలరని వారు పేర్కొన్నారు. అయితే గత మూడు వారాలుగా మాంజీరానది పరవళ్ళు తొక్కుతుండడంతో, దుర్గామాత ఆలయం మూసివేసి రాజగోపురంలో భక్తులకు దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్‌రావు ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి తిరిగి శనివారం ఉదయం హైదరాబాద్‌కి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావును నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితోపాటు బిఆర్ఎస్ నాయకులు మన్సూర్, కల్లూరి హరికృష్ణ, రమణగౌడ్, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, కాజీపేట సుధాకర్‌రెడ్డి, తుజాల్‌పూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బిజెపి అధ్యక్షులు, నాయకులు



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని హైదారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సింగం సత్తయ్య, కప్పర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా సిద్ధు



కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్సీ చేతులమీదుగా ఆవార్డు అందుకుంటున్న హెచ్‌ఎం సిద్ధు

**కొల్చారం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెదక్ కలెక్టరేట్‌లో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, విద్యాధికారి రాధాకృష్ణ చేతులమీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కొల్చారం మండల పరిధిలోని కొంగోడ్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు సిద్ధు అందుకొన్నారు.

## శివాజీ గణేష్ ఉత్సవాల్లో జహీరాబాద్ ఎంపి

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపి మొక్కులు చెల్లింపు



వినాయక పూజల్లో ఎంపి సురేశ్‌కుమార్ షెట్కార్

**నారాయణఖేడ్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని శివాజీ వినాయక నవరాత్రుల సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ షెట్కార్ శుక్రవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించి వినాయకుడి ఆశీస్సులు పొందారు. తదనంతరం ఎంపి సురేష్‌కుమార్ షెట్కార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఘనంగా, శాంతియుతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రతలుతీసుకోవాలని ఉత్సవకమిటీ సభ్యులకు సూచించారు. శివాజీ వినాయకుని శోభాయాత్ర అట్టహాసంగా సాగింది. అనంతరం కమలాపూర్ చెరువులో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరిశెట్టి, దిశాకమిటీ సభ్యులు ప్రకాష్‌రాథోడ్, జీవన్‌సేట్, శంకర్, విద్యాసాగర్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది

-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా పవిత్రమైనదని న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిసి భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడిబాట ద్వారా ప్రభుత్వపాఠశాలలో పిల్లల అడ్మిషన్లు చాలాపెరిగినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడంతో పాటు మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ ఎంత డబ్బు ఉన్నా విద్య నేర్చుకోవాలని, విద్యతోనే వినయం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నైపుణ్యాలు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందన్నారు. విద్యారంగంలో జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుపాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.హైమావతి మాట్లాడుతూ పిల్లలకు ఉపాధ్యాయులు నూతన విద్యాసూచనలు పాటిస్తూ కొత్త, కొత్త విషయాలు బోధించి ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం జిల్లాలోని 63మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్సీ,ఎస్టీ, కమిషన్ చైర్మన్, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఆర్టీఎ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, డిఈవో శ్రీనివాస్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కెరియర్ గైడ్‌లైన్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
శుక్రవారంరాత్రి సుభాష్‌నగర్ వినాయకుడిని నిమజ్జనానికితరలిస్తున్న తరుణంలో తమపై అకారణంగా దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ యువకులు శనివారం హుస్నాబాద్ డిపోరోడ్డులో నిమజ్జనానికితరలిస్తున్న వినాయకుని విగ్రహంముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా తమ వినాయకుని నిమజ్జనం చేసేందుకువెళ్తున్నవారిపై రాత్రి పోలీసులు అకారణంగా దాడికిదిగారన్నారు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎసిపి సొదారపు సదానందం ధర్నాచేస్తున్న యువకులవద్దకు చేరుకుని వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

# మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

-అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
-మ్రెగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య



అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**కొండాపూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
కొండాపూర్ మండలం తొగర్పల్లి గ్రామంలోని శనివారం జిల్లాపాలనాధికారి పి.ప్రావీణ్య అంగన్ వాడీ కేంద్రాన్ని, బిసి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైనభోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు అందుకున్నతీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్‌షీట్లు, దుప్పట్లను కలెక్టర్ పరిశీలించి, ప్రభుత్వంకల్పిస్తున్న సౌకర్యాలను వినియోగంచేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణగల పౌరులుగా రూపొందాలని అన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, ప్రభుత్వం అందిస్తున్న పోషకాలు పిల్లలకు మెనూప్రకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా పాలనాధికారి పి.ప్రావీణ్య అన్నారు. శనివారం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణసంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. పదవతరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టుసాధించి నూరుశాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. నూరుశాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పిఎంశ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్, కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్‌పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టుసాధించాలన్నారు. అందులోభాగంగా ఇటీవల నిర్వహించిన మండలస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తిచేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వోప్లాంట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆమెవెంట మండలవిద్యాధికారి దశరథ్, ఉపాధ్యాయులు, స్థానిక తహసీల్దార్ బి.అశోక్, ఆర్ఐ రాజు, ఆత్మకమిటీ చైర్మన్ వై.ప్రభు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

# విద్య,వైద్యరంగాల్లో మౌలికవసతులకు ప్రాధాన్యం

-రాష్ట్ర వైద్యారోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ -సిఎస్ఆర్ నిధుల పనులపై మంత్రి సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య, వైద్య సంస్థల్లో మౌలికవసతుల మెరుగు కోసం ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శనివారం జిల్లాపరిషత్ కార్యాలయంలో జిల్లాలోని కెజిబివి, మోడల్‌స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సిఎస్ఆర్‌నిధులతో చేపట్టిన మౌలిక వసతుల కల్పనపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం విద్య,వైద్యరంగాల్లో మౌలికసదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కెజిబివి, మోడల్‌స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థుల హాస్టల్ నిర్వహణకు అవసరమైన సదుపాయాల కల్పన బెడ్స్, కిచెన్‌సామగ్రి, టేబుల్స్, ప్లేట్స్, పుస్తకాలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు, స్పోర్ట్స్‌కిట్స్ వంటి మౌలికసదుపాయాల కల్పనపై సిఎస్ఆర్‌నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తిచేయాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిఎస్ఆర్‌నిధులతో ఆయా పరిశ్రమలు చేపట్టిన పనులను ఆయా శాఖల అధికారులు నిరంతరం తనిఖీ చేసి పనులు నాణ్యతతోజరిగేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వవిద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చెందుతాయన్నారు. సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, స్పోర్ట్స్‌కిట్‌లు సిఎస్ఆర్‌నిధులతో అందుబాటులో ఉంచారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్(స్థానికసంస్థలు) చంద్రశేఖర్, జడ్పిసిఈఓ జానకిరెడ్డి, జిల్లాపరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ తుల్జానాయక్, సిపిఓ బాలశౌరి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు, టిఎస్ ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, సంబంధితశాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యంగా నిమజ్జనం ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
-వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువువద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాటులను కలెక్టర్, సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వినాయక నిమజ్జనం స్థలంలో అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం, పడవలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలి పారు. మహబూబ్ సాగర్ చెరువు కట్టపై తిరుగుతూ వినాయక నిమ జ్జనానికి చేసిన ఏర్పాట్లను కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు.

## కళాశాల పనులు సత్వరమే ప్రారంభించాలి

-మంత్రి దామోదర రాజనర్సింహ



కళాశాల భవనం నిర్మాణానికి ప్లాన్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర

**మునిపల్లి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలంలోని బుధేరా మహిళా డిగ్రీ కళాశాలను శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించారు. డిగ్రీ కళాశాల భవననిర్మాణపు పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. కళాశాల హాస్టల్ సమీపంలోని ఖాళీస్థలంలో భవన నిర్మా ణానికిగాను అధికారులతో కలిసి ప్లాను పరిశీలించారు. రూ.3కోట్ల50లక్షల సిఎస్ఆర్ నిధులు, రూ.1కోటి50లక్షల ప్రభుత్వనిధులతో నిర్మించ తలపెట్టిన కళాశాల భవన నిర్మాణానికి మంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. హాస్టల్ చుట్టు నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణపుపనులను పరిశీలించారు. అనంతరం బుధేరా చౌరస్తాలో స్థానిక నాయకులతో మాట్లాడారు. పెద్దచెల్మెడకు మంజూరయిన సబ్‌సెంటర్‌లో సిబ్బందిని నియమించలేదని గ్రామానికిచెందిన అంజిరెడ్డి, ప్రభాకర్‌లు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. మంత్రి స్పందించి వెంటనే పెద్దచెల్మెడ సబ్‌సెంటర్ ప్రారంభించి సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నిధులు మంజూరీ అనంతరం బిల్డింగ్ నిర్మాణం చేపడ్తామన్నారు. బుస్సారెడ్డి రోడ్డు అధ్వాన్నంగా తయారైందని బుస్సారెడ్డిపల్లి వీర్‌శెట్టి ఫిర్యాదు చేశారు. అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలనన్నదే తమ ధ్యేయమని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయనవెంట మాజీ ఎంపిపి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి పాండు, సీనియర్ నాయకులు టి.సంగమేశ్వర్, గుడ్డుపటేల్, మనోహర్,మల్లేశం, రహీం తదితరులు వున్నారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు



గంజాయితో పట్టుబడిన వారిని చూపిస్తున్న పోలీసులు

**చేర్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను సిద్దిపేట టాస్క్‌ఫోర్క్, చేర్యాల పోలీసులు పట్టుకున్నారు. సిఐ శ్రీను, ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం, చేర్యాల పట్టణానికి చెందిన బొడ్డు చందు (26), చుంచనకోట గ్రామానికి చెందిన పొన్నబోయిన పవన్‌లు ఇద్దరు శనివారం పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం (వెనకాల) పరిసరాల్లో గంజాయితాగుతున్నట్లు, అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి వారినుండి 440 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, గంజాయికి ఉపయోగించే రోల్‌పేపర్ బండిల్, స్పిరిట్ బాటిల్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పల్లె, పట్టణాల్లో ఎవరైనా చెడు వ్యసనాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసుశాఖవారు తెలిపారు.

## గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి

**నర్సాపూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం నర్సాపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్సై బి.లింగం కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. గుర్తు తెలియని మహిళ (సుమారు 50నుండి 55సంవత్సరాలు) ఆగస్టు 16న నర్సాపూర్ పట్టణంలోని కల్లు దుకాణం వద్ద స్పృహ కోల్పోయి పడి ఉందని తెలిపారు. దీంతో అక్కడున్న కొందరు గమనించి అట్టి మహిళను నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేశారని తెలిపారు. ఈ ఆసుపత్రిలో చికిత్సల అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అయితే సంగారెడ్డి ఆసుపత్రిలో ఇన్ని రోజులుగా చికిత్స పొందుతూ ఈ నెల 4న గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు తెలిపారు. ఈమె ఆచూకీ తెలిసినవారు నర్సాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8712657941కు గాని లేదా సిఐ ఫోన్ నెంబర్ 8712657940కు గాని ఫోన్ చేసి తెలపాలని ఎస్సై బి.లింగం తెలిపారు.

## ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా..

### ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు రామ్ చరణ్..



పోలీసుల అదుపులో ఉన్న ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):** ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగ అరెస్టు చేస్తారా అని ఎల్ హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు రామ్ చరణ్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉందని పోలీసులచే నిర్బంధించడం సరికాదని ఆయన అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు సోయం బాబురావు, తెల్లం వెంకటరావు, మంత్రి సీతక్క, మంత్రి పొంగలిటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్బలంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో పర్యటించేందుకు వస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకుంటామని లంబాడి హక్కుల పోరాట సమితి ద్వార రాష్ట్ర ప్రభుత్వంకు తమ వైఖరిని తెలియజేయాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నందిగామ మండల అప్ప రెడ్డిగూడెం వస్తున్న సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు. దీంతో పోలీసులతో ముందస్తు అరెస్టులు చేశారని ఆయన పెర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షులు రవినాయక్, రమేష్ నాయక్ ఉన్నారు.

## లక్షలు పలికిన లంబోదరుడి లడ్డు



లక్ష్మీమాల దక్కించుకున్న వాసవి ఫర్టిలైజర్స్ యజమాని మంచుకొండచంద్రశేఖర్ దంపతులు

**ఆమనగల్లు,సెప్టెంబర్9 , ప్రభాతవార్త:** వినాయకచవితి పురస్కరించుకుని నిర్వహించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. ఉత్సవాల ముగింపు సంధర్బంగా గణపతి ప్రతిమలను కోలాహలం మధ్య శోభాయాత్రతో బయలుదేరి స్థానిక సురసముద్రం చెరువులో నిమ్మజ్జనం చేశారు. లంభోధరుడి చేతిలో ప్రతిష్టించిన లడ్డు, ఇతరత్ర వాటికి నిర్వహించిన వేలం పాట ప్రాముఖ్యతను సంతరించుకుని భక్తులను తన్మయత్వం చెందించింది. పలు మండపాల వద్ద నిర్వహించిన వేలం పాటలో భక్తులు లక్షలు వెచ్చించి లడ్డును దక్కించుకున్నారు. పోస్టాఫీసు కాలనీలో భజరంగ్‌దళ్ యూత్ ప్రతిష్టించిన మండపం వద్ద రికార్డు ధర లభించింది. కౌకుంట్ల అనూష శరత్‌రెడ్డి దంపతులు ప్రధాన లడ్డును రూ. 2.09లక్షలకు దక్కించుకున్నారు. అలాగే మంచుకొండ శోభారాణిచంద్రశేఖర్ దంపతులు స్వామి ధరించిన ధనలక్ష్మి మాలను రూ. 1.42.500లక్షలకు సొంతం చేసుకున్నారు. ఇంతేకాకుండా ఈఏడాది పలు మండపాల వద్ద గణనాథుడి లడ్డుకు లక్షల్లో ధర పలకడం భక్తుల్లో ప్రాముఖ్యతకు ఉన్న విశ్వాసాన్ని చాటిందన్నారు.

## ఆరుట్లలో చండీశ్వర్ యూత్ అన్న వితరణ

### -పాల్గొన్న ఎసిపి కెపివి రాజు



**మంచాల సెప్టెంబర్,6 ప్రభాతవార్త**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అన్న వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు పాల్గొన్నారు. వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సీఐ మధు, ఎస్సై నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాషయ్య, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్ ,అంతటి రాజు గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు మార బుగ్గరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పున్నం రాము, చిందం జంగయ్య, మొద్రి ఐలయ్య చండీశ్వర్ యూత్ అధ్యక్షులు చెరుకు శేఖర్, కులపెద్దలు యూత్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

### -మంచాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొంగరవెంకట్ రెడ్డి

**మంచాల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మంచాల మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గతప్రభుత్వం రాచకొండ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, చిత్ర నగరిచేసి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం అని గొప్పలు చెప్పిన గత బి అర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య మంత్రికేసీఆర్,చెప్పిన మాటలుమూటలుగా మిగిలి పోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి సంవత్సరం దాటిన ఇప్పటి వరకు రాచకొండ ప్రాంతం గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం, హైదారాబాద్ కి అతి చేరువలో ఉన్న రాచకొండ ప్రాంతం అభివృద్ధి కాకపోవడం సిగ్గు చేటు అన్నారు. రంగారెడ్డి జిల్లా యాదాద్రి జిల్లా సరి హద్దులో రాచకొండ ప్రాంతం ఉంది ఇక్కడ ఇక్కడ ఎన్నో ప్రకృతి అందాలు ఉన్నాయని అన్నారు.ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఇక్కడ ప్రాంతం గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా తెలంగాణ ప్రాంతంలోని ప్రధాన పర్యాటక కేంద్రంగా అవుతుందని తెలిపారు. రాజులు పరి పాలించిన కొండ రాచకొండ అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాచకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## నజ్దిక్ సింగారంలో లడ్డు కైవసం చేసుకున్న లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి

**యాచారం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో విఘ్నేశ్వర స్వామివారి యొక్క మహా ప్రసాదమైనటువంటి లడ్డుని వేలంలో ..107777/ కు వన్నవాడ లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి దంపతులు కైవసం చేసుకోవడం జరిగింది. లడ్డు గ్రహీత ఆ యొ క్క మహా ప్రసాదాన్ని స్థానిక ప్రజలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. అనంతరం స్వామి వారి యొక్క శోభాయాత్ర అంగరంగ వైభవంగా సంస్కృతి సంప్రదాయాల నడుమ సాగుతూ గంగమ్మ ఒడికి చేర్చడం జరిగింది.

# 'బుయ్యని'కి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు



కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సరళారెడ్డి.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** వ్యాపార రంగంలో విశేషంగా రాణిస్తున్న తాండూరుకు చెందిన ఆర్‌బీవోఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్‌రెడ్డికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జీ.కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వ్యాపార రంగంలో విశిష్ట కృషి చేయడమే కాకుండా విన్నూత్న ఆవిష్కరణలు, సమాజ శ్రేయస్సు కోసం సరళారెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని కేంద్రమంత్రి కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పురుషులకు ధీటుగా మహిళలు చైతన్యవతులు కావడం గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామ్‌చందర్‌నాయక్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఆమెను అభినందించారు. తాండూరు నియోజకవర్గంలోని జక్కేపల్లి పరిసరాలలో ర్యాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ కంపెనీకి సరళారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ పరిశ్రమలో మద్యం తయారీకి ఉపయోగించే ముడిసరకు, పెట్రోలులో కలిపే ఇథనాల్ ఉత్పత్తులు చేపడుతున్నారు. కంపెనీ సీఈవోగా బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కొనసాగుతున్నారు. సరళారెడ్డి చొరవతో పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగాలలో పెద్ద పీఠ వేశారు. 150 మంది నైపుణ్యం గల విద్యావంతులకు మంచి వేతన, భత్యాలతో ఉద్యోగావకాశాలు కల్పించారు. వివిధ రాష్ట్రాలకు కంపెనీ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడంలో సఫలీకృతులైనారు. ఆర్‌బీవోఎల్ మంచి లాభాలలో నడిచేలా దోహదం చేశారు. ఇటీవల సీఎస్ఆర్ నిధుల ద్వారా రక్షణశాఖకు రూ.10 లక్షల విరాళం అందజేశారు. ప్రతి రెండు మాసాలకు ఒకసారి రక్షణశాఖకు తనవంతు సహాయం చేస్తున్నారు. యాలాల మండలం జక్కేపల్లి గ్రామంలో సురక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం పాఠశాలల్లో ఫర్నిచర్, విద్యాసామగ్రి సమకూర్చారు. సొంత డబ్బుతో ఆలయ నిర్మాణానికి కృషి చేశారు. ఇవి కాకుండా పేదల వైద్యం కోసం ఆసుపత్రి ఖర్చులు, ఆపరేషన్లకు, వివాహాది శుభకార్యాలకు సరళారెడ్డి నిస్వార్థంగా తనవంతు సహాయం చేస్తున్నారు. నియోజకవర్గంలో టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు.

# బిబిసి - నాజరెన్ స్కూల్‌ను కాపాడాలి

### -భారత్ బైబిల్ కాలేజీ, నాజరెన్ గ్రామర్ హైస్కూల్ సొసైటీ సెక్రటరీ మోజెస్

**మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త ః** ఎల్లంపేట మున్సిపాలిటీలోని డబిల్‌పూర్ గ్రామ శివారులో గల భారత్ బైబిల్ కాలేజీ, నాజరెన్ గ్రామర్ హైస్కూల్ సొసైటీ జనరల్ బాడీ సమావేశాన్ని మేడ్చల్ పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశం సొసైటీ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నదని సొసైటీ సెక్రటరీ జె.డి. మోజెస్ వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, గతంలో సొసైటీ నుండి డిస్మిస్ చేయబడ్డ డైరెక్టర్ జోబ్ లక్ష్మారెడ్డి, అతని అనుచరులను సొసైటీ నుండి తొలగించేందుకు తీర్మానం చేసి, వారు చేసిన చట్టవ్యతిరేక చర్యలపై షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. 25 ఏళ్ల చరిత్ర కలిగిన బీబీసీ క్రైస్తవ మిషనరీ సంస్థ ఆస్తులపై జీవరత్నం కుటుంబ సభ్యులు కెన్ని డమేరా, ఎలీషా డమేరా స్వార్థపూరితంగా కన్నేశారని, జోబ్ రెడ్డి సహకారంతో స్కూల్ వ్యవహారాలను సొసైటీ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపారని ఆరోపించారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో వ్యవస్థాపక సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి కొత్త సభ్యుల పేర్లతో అమెండ్మెంట్ సమర్పించారని, కానీ సంతకాలు సరిపోలకపోవడంతో రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి సొసైటీని తాత్కాలికంగా నిలుపుదల చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ నిలుపుదలలో ఉన్న సొసైటీ, ఫేక్ డాక్యుమెంట్లతో ఎడ్యుకేషన్ డీఈవో, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, పోలీస్, రెవిన్యూ అధికారుల వద్ద లంచాలు ఇచ్చి అక్రమంగా స్కూల్ మేనేజ్మెంట్ చేపట్టారని ఆరోపించారు. జోబ్ రెడ్డి, హెచ్.ఎం. విన్‌ఫ్రెడ్, కెన్ని డమేరా లు పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే ఉద్దేశ్యాన్ని పక్కదారి పట్టించి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, స్కూల్ క్రికెట్ గ్రౌండ్‌ను బయటివారికి లీజుకి ఇచ్చి బెట్టింగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే బైబిల్ కాలేజీ భూములను లక్షలాది రూపాయలకు లీజుకి ఇచ్చి ఆస్తులను కాజేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిలో అప్రమత్తమైన నిజమైన సొసైటీ సభ్యులు జనరల్ బాడీ సమావేశం ద్వారా వీరిని తొలగించేందుకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నిన్న షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిన తర్వాత, ఈరోజు ఉదయం నిబంధనలకు విరుద్ధంగా ఒక సెక్యూరిటీ సంస్థకు చెందిన నలుగురిని బీబీసీ ప్రాంగణంలోకి తీసుకువచ్చి గొడవలు సృష్టించినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు జోక్యం చేసి ఇలాంటి అక్రమ కృషిని అడ్డుకుని సంస్థను రక్షించాలని కోరారు.

# భక్తి,ఉత్సాహాల నడుమ గణనాథుడి శోభాయాత్ర

### -చిన్నారుల నృత్యాలు





**కొత్తూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** చిన్నారుల నృత్యాలు, శోభాయాత్రతో సందడిగా వినాయక నిమజ్జనం, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన ఆదర్శ యూత్ గణపతి ఉత్సవాలు. గణపతి ముందు ముగ్గుల పోటీలో పాల్గొన్న ఆడపడుచులకు బహుమతి ప్రధానం చేసిన కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్. కొత్తూరు మున్సిపల్ పరిధిలోని భవానీ నగర్ కాలనీ 6వ వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహ ఉల్లాసాలతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకునికి పూజలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు నిమజ్జన శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేయగా, చిన్నారులు, మహిళలు వినాయకునికి అంకితభావంతో కళాత్మకంగా సంగీత బృందాలు, భక్తి గీతాలు నడుమ శోభాయాత్ర సాగి భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్రలో పాల్గొని వినాయకుని నిమజ్జనం చేశారు. అంతకుముందు గత సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు తన సొంత నిధులతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, భవాని నగర్ కాలనీ ఆదర్శ యూత్ ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు నిష్ఠతో పూజలు చేసి, చివరి రోజు హిందూ సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా నిర్వహించడం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ముఖ్యంగా చిన్నారులను సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగం చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సురేష్, ఆదర్శ యూత్ అధ్యక్షుడు పి శివకుమార్ గౌడ్, యూత్ సభ్యులు మంగలి శ్రీను, వి నరసింహ, వినయ్ చారి, ఇమ్రాన్, మంగలి హర్ష, శివ సాయి, వి రఘు, సాయి అఖిల్, హరికృష్ణ, అఖిలేష్ కుమార్ గౌడ్, మహిళలు, చిన్నారులు, ఆదర్శ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూడూరు మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం



పూడూరు మండలం చెన్‌గోముల్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎస్ఐ భరత్‌రెడ్డి,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,యాదగిరిగౌడ్,రాజు తదితరులు

**పూడూరు, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోములు,కంకల్,పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగాయి. హనుమాన్ మందిరం,శ్రీ వీరబద్రేశ్వరాలయాలో,ఆయా గ్రామాల్లోని బిసి,ఎస్ కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకుల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత తొమ్మిదిరోజులుగా పూజలు అందుకున్న గణనాథుడిని బాజాభజంత్రీలతో పాటు,కోలాటాలు,భజనలుచేస్తూ వాడవాడలా కలియదిప్పుతూ ఊరేగింపుగా వెళ్లారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అడుగుఅడుగునా దండకాలువేస్తూ,టెంకాయ,గుమ్మడికాయలు కొడుతూ స్వామివారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కంకల్‌లో నీరటి నర్సింలు,చెన్‌గోముల్‌లో ఆలయకమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ భరత్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బి శ్రీనివాస్‌రెడ్డి యాదగిరిగౌడ్, రయీస్ ఖాన్,నీరటి,నర్సింలు,కన్యయ్యోల్ల రాజు,బాలయ్య, పాండుగౌడ్, నర్సింలుగౌడ్,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కంకల్‌లో పూజలో పాల్గొన్న భక్తులు

## షాద్‌నగర్ తరలిన కాంగ్రెస్ నాయకులు



షాద్‌నగర్ తరలివెల్తున్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,6, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల నుంచి శనివారం కాంగ్రెస్ నాయకులు షాద్‌నగర్ తరలివెల్లారు. నియోజకవర్గంలోని నందిగామ మండలానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వస్తున్నందున మండలంలోని నాయకులు తరలివెల్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. నాయకులు తదితరులు వెల్లారు.

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బర్రె వద్ద యజమాని కృష్ణయ్య

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,6, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తగలి ఓ బర్రె మృతి చెందింది. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామానికి చెందిన దీమ కృష్ణయ్యకు చెందిన బర్రె మెత మేసుకుంటు వెల్లింది. పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తుండగ ప్రమాదవాశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. బర్రె విలువ దాదాపు లక్షా వరకు వుంటుందని బాదితుడు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాదితుడు కృష్ణయ్య కోరారు.

## గణనాథుడికి ఫుడ్ కమిషన్ చైర్మన్ పూజలు



శివాలయం కాలనీలో శివశక్తి యూత్ గణేశ్‌ను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**ఆమనగల్లు,సెప్టెంబర్9, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఆమనగల్లు పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని పలు గణేశ్ మండఏపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15వవార్డులోని శివాలయం కాలనీలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో, నవచైతన్య కాలనీలో బుద్దినాథ్ యూత్‌లు ప్రతిష్టించిన గణనాథున్ని ఆయన సందర్శించారు. ఈమేరకు ఉత్సవ కమిటీలు గోలి శ్రీనివాస్‌రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. శివశక్తి యూత్ వద్ద ఉత్సవ కమిటి అధ్యక్షుడు తరుణ్ నాయక్, గుద్దేటి రాజు, కన్న, ఎంగలి తరుణ్, కుమార్‌గౌడ్, గుద్దేటి మహేశ్, జల్ల అక్షయ్, జల్ల ఆకాష్, తాళ్ళ సందర్శ్, కోట్ల గౌతం, కోట్ల వెంకటేశ్, ఉమాపతిగౌడ్, జెజ్జాయిల నవీన్, ఎంగలి యాదగిరి, ఎంగలి రఘు, ఎంగలి శ్రీధర్, గజ్జె మల్లేశ్, గజ్జె నర్సింహ్మా, గజ్జె బాలకృష్ణ, గజ్జె మనోజ్, గాజుల వెంకటేశ్ తదితరులు ఉన్నారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ వెంట సైదులుగౌడ్, సురమళ్ళసుభాష్, చలిచీమల సతీష్, కృష్ణ, మహేశ్, రాకేశ్, కార్తీక్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...

### ఎల్‌హెచ్ పిఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు రాజు నాయక్



**కేశంపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎల్‌హెచ్‌పిఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు జరుపల రాజు నాయక్ అన్నారు. శనివారం షాద్ నగర్ శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ కు షాద్ నగర్ పోలీసులు హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లంబాడీ జాబితానుండి తొలిగించాలని వాక్యాలు చేసిన సోయమ్ బాబు రావ్, తెల్ల వెంకటరావు ఇద్దరు మా లంబాడీ జాబితానుండి తొలిగించాలని చెప్పిన విషయం గురించి శనివారం కాంగ్రెస్ పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి షాద్ నగర్ కు రావడంతో ముందస్తు మమ్మల్ని అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, లంబాడా హక్కుల సాధనకై పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా అరెస్టులు చేసి మా ఉద్యమాన్ని ఆపడం ఎంతవరకు సమంజసమని రాజు నాయక్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

## లంబోదరుడి లడ్డుని కైవసం చేసుకున్న అంజయ్య



**కేశంపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి యాదవ సంఘం సంగం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లంబోదరుడి లడ్డూను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నే మోని చిన్న అంజయ్య 45 వేల రూపాయలకు లంబోదరుడి లడ్డును కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్నే మోని మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, సురేష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు బైకని మల్లేష్ యాదవ్, అన్నే మోని శ్రీశైలం, పోచమోని రమేష్, వినోద్, కుమ్మరి రమేష్, వంశీ, అన్నే మోని జంగయ్య, హరికృష్ణ, వంశీ, మనిష్ యాదవ్, అన్నే మోని పరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టును విడుదల చేసిన ఎంపిడివో



**కేశంపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ముసాయిదా ఓటర్ లిస్టును విడుదల చేసిన ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశంపేట మండలంలో 12 లీశిగిది, 1 శ్త్రిగిది స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో, గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ ల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 29 గ్రామపంచాయతీలలో 61 పోలింగ్ బూత్ లను గుర్తించి వాటి యొక్క ముసాయిదా పోలింగ్ బూత్ ల వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు, ఉంటే ఈ నెల సోమవారం 8.09.2025 తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో తెలియపరచాలని అన్నారు. కేశంపే టమండలంలో మొత్తము18316 పురుషుల ఓట్లు, 18631 స్త్రీల ఓట్లు ఉన్నాయని మొత్తము 36947 ఓట్లు ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు.

## 69వ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు

**కీసర, సెప్టెంబరు6, ప్రభాతవార్తః**

69వ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా,కీసర జోనల్ లెవెల్ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్దిని,విద్యార్దులకు ఖోఖో,కబడ్డీ,వాలీబాల్ ఆటల పోటీలను ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు చీర్యాల క్రాస్ రోడ్డు వద్ద గల డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 9వ తేదీన అండర్ 17 బాలురు, అండర్ 14 బాలురకు ఖోఖో పోటీలనుఅండర్ 17 బాలికలకు,అండర్ 14 బాలికలకు కబడ్డీ,వాలీబాల్ నిర్వహిస్తారన్నారు.10వ తేదీన అండర్ 17 బాలురు,అండర్ 14 బాలురకు వాలీబాల్,కబడ్డీ పోటీలను,అండర్ 17 బాలికలకు,అండర్ 14 బాలికలకు ఖోఖో పోటీలను నిర్వహిస్తారన్నారు.11వ తేదీన మిగిలిన ఆటలు,బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్దులు పాల్గొనాలి అనుకునే వారు 8వ తేదీ మద్యాహ్నం 2 గంటల వరకు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాల కొరకు జోనల్ సెక్రటరీ మనోహర్ సెల్ నంబరు 9440880447 కి ఫోన్ చేసి కనుక్కోవాలని తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

-మండల విద్యాధికారి వెంకటస్వామి



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తన్న ఎంఈఓ,ఉపాధ్యాయులు

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**

సమాజంలో చీకటిని తరిమివేసి విద్య అనే వెలుగును అందించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది మండల విద్యాధికారి వెంకటస్వామి అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 9 మంది ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని మండల విద్యాధికారి సత్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటస్వామి మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బాబ్‌సింగ్,జిహెచ్ఎంలు హన్మంతు, శ్రీహరిరెడ్డి,వీరన్న,ఉపాధ్యాయులు,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ముసలయ్య సేవలు మరువలేనివి

నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



నర్సప్పగూడలో ముసలయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

**నందిగామ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

అపర మేధావి, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన దివంగత మాజీ సర్పంచ్ గోవిందు ముసలయ్య చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ లు కొనియాడారు. శనివారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ ముసలయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ లు గోవిందు అశోక్, జెట్ట కుమార్, జిల్లెల్ల వెంకట్ రెడ్డి, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, ఎం విఠల్, జెకె నరసింహులు, చేగూరు పిఎసిఎస్ చైర్మన్ జి అశోక్, నాయకులు బి సుదర్శన్ గౌడ్, గోవిందు యాదయ్య, గోవింద్ శేఖర్, కాట్నా శేఖర్, పాట్నా శ్రీశైలం, శ్రీధర్ గౌడ్, జే సురేందర్ , కే యాదగిరి, కే భూపాల్ , ఎన్కిరాల నరసింహులు గౌడ్ , జంగిలి కుమార్, ఈదులపల్లి నర్సింలు, జె .రాములు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష 8 వేలకు లడ్డు దక్కించుకున్న నరసింహులు

రూ.79 వేలకు లడ్డు దక్కించుకున్న కేశమోని ఆంజనేయులు యాదవ్



వేలం పాటలో లడ్డు దక్కించుకున్న కేశమోని ఆంజనేయులు.

**నందిగామ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

సర్వకార్యేషుడు .. వినాయకుడు.. నందిగామ మండల కేంద్రంలో శనివారం ఎస్సీ వాడలో నెలకొల్పిన లడ్డు వేలం పాటలో నందిగామ గ్రామానికి చెందిన శివగళ్ల నరసింహులు రూ.1 లక్ష 8 వేలకు లడ్డు దక్కించుకొని రికార్డు సృష్టించారు. అదే కోవలో 9వ వార్డు ఆదర్శ కాలనీలో లడ్డు వేలం పాట కోల్నాహగా కొనసాగింది. ఈ వేలం పాటలో కాంగ్రెస్ యువనేత కేశమోని ఆంజనేయులు రూ.79 వేలకు లడ్డు దక్కించుకున్నారు.వేలం పాటలో లడ్డు దక్కించుకున్న గణేష్ భక్తులు నరసింహులు, ఆంజనేయులు ఇరువురినీ కాంగ్రెస్ యువ నేతలు శివగళ్ళ సుమన్, బొమ్మ గళ్ళ లింగంలు సన్మానించారు.

## జిఎస్టి సంస్కరణలతో నిరుపేదలకు మేలు



షాబాద్‌లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు.

**షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని సంస్కరించి బడుగు బలహీన నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేసిందని బిజెపి షాబాద్ మండల అధ్యక్షుడు మద్దూరు మానయ్య అన్నారు. జీఎస్టీ తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించారని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి షాబాద్ మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం వికాసానికి, సంక్షేమానికి నిదర్శనమని అభివర్ణించారు. సామాన్య ప్రజల నుంచి వ్యాపారుల వరకు అందరికీ ఈ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, దేశంలోని కుటీర పరిశ్రమలను కూడా ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్, బీజేవైఎం రాష్ట్ర స్వచ్ఛభరత్ సెల్ కన్వీనర్ రాము, నాయకులు కూతురు మహేందర్, దాదే హరీష్, శేఖర్, రవి గౌడ్, సురేష్ గౌడ్, నారాయణ, కమ్మరి కృష్ణ, ప్రవీణ్, ప్రబారి శ్రీధర్ శెట్టి, రాజు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## గోదారంగస్వామి దేవాలయంలో అనంత పద్మనాభ స్వామి చతుర్దశి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ రంగ నాయక స్వామి దేవాలయంలో అనంత పద్మనాభ స్వామి చతుర్దశి సందర్భంగా ఎస్ టి ఎస్ పురుషోత్తమాచార్యులు, ఎస్టిఎస్ కేశవాచార్యులు, ఎస్టిఎస్ రాజగోపాలచార్యులు, నలదూర్ శేషాద్రి చార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య అనంత పద్మనాభ స్వామి చతుర్దశి పూజలు ఘనంగా జరిగాయి చతుర్దశి సందర్భంగా కోటి వత్తులు దేవాలయంలో వెలిగించడం అయింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భైబై...గణేశ...

**-భక్తుల కోలాహలం మధ్య నిమ్మజ్జనానికి తరలిన గణనాధులు-యువకుల ఆటాపాటలతో వినాయకుల శోభాయాత్ర**

**కొడంగల్, సెప్టెంబర్ 6ప్రభాతవార్త**



కొడంగల్‌లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో నిమ్మజ్జనానికి తరలుతున్న గణనాధుడు

సకల విఘ్నాలను తొలగించే ఏకదంత గణేశ్ మహారాజ్‌కీ బైబై అంటూ .. నినాదాలతో భక్తజన సందోహం మధ్య గణనాధులు నిమ్మజ్జనానికి తరలివెళ్ళాయి.వినాయక చౌవితిని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాలు,మంటపాల్లో ప్రతిష్టించిన గణనాధులు పది రోజుల పాటు ప్రత్యేక పూజలందుకొని శనివారం సాయంత్రం నిమ్మజ్జనానికి తరలివెళ్ళాయి.స్దానిక అభయాంజనేయ స్వామి,వినాయక చౌరస్తా,అంబేద్కర్ చౌరస్తా,లాహోటి కాలనీ,కలాల్‌వాడీ,జులైవాడ,ఆర్యనగర్,బాలాజీనగర్,కార్గిల్‌కాలనీ,గాంధీనగర్ ,ఇంద్రనగర్,తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాధులకు ప్రత్యేక అలంకరణలతో నిమ్మజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా భజనలతో పాటు యువకులు ఉత్సాహంగా ఆటపాటలతో డిజీసౌండ్‌ల మధ్య నృత్యాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.లాహోటీ కాలనీలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయకుడిని ఊరేగిస్తు నిమ్మజ్జనానికి తరలించారు.నిమ్మజ్జనానికి చివరి రోజు కావడంతో మహిళలు,వివిధ పార్టీల నాయకులు తరలివచ్చి గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు.పవిత్రంగా భావించే వినాయకుడి లడ్డూ వేలం పాటల్లో పలువురు పాల్గొని దక్కించుకునేందుకు పోటీపడ్డారు.ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో వివిధ వాహనాలపై వినాయకులను ప్రతిష్టించి నిమ్మజ్జనానికి తరలించారు.వినాయకుల నిమ్మజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్దానిక సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎసై జీవీ. సత్యనారాయణ అద్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘణాపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక



గౌడ సంఘం కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సహకార శాఖ ఉప్పల్ సర్కిల్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సిద్దిరామేశ్వర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి నామినేషన్లు స్వీకరించారు. సంఘంలోని ఐదు డైరక్టర్ స్థానాలకు ఒకటి చొప్పున మొత్తం ఐదు నామినేషన్లు ధాఖలు కాగా ఐదుగురు వేముల పరమేశ్‌గౌడ్, వేముల రమేశ్‌గౌడ్, మండల రమేశ్‌గౌడ్, వేముల లలిత, వేముల పద్మలు డైరక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. కాగా శుక్రవారం గౌడ సంఘం కార్యవర్గాన్ని అందరి ఆమోదంతో ఎన్నుకున్నారు. ఘణాపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా వేముల రమేశ్‌గౌడ్, కార్యదర్శిగా మండల రమేశ్‌గౌడ్, డైరక్టర్లుగా వేముల లలిత, వేముల పద్మలను అధికారికంగా ఎన్నుకోగా కార్యవర్గసభ్యులుగా వేముల శంకర్‌గౌడ్, వేముల హేమంత్‌గౌడ్, కీస రాజేశ్వర్ గౌడ్, సంఘం సలహాదారులుగా వేముల గోవర్ధన్‌గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్‌లను నియమించుకున్నారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్ గౌడ్ విచ్చేసి నూతన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి సన్మానించారు. గత కార్యవర్గాన్ని కూడా సన్మానించి వీడ్కోలు పలికారు. మాజీ అధ్యక్షులఉ వేముల లక్ష్మయ్యగౌడ్, తాటికొండ మల్లేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శోభ, మండల కృష్ణగౌడ్, గౌడ సంఘం నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు. గౌడ సంఘం సభ్యుల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన అధ్యక్షులు పరమేశ్‌గౌడ్ తెలిపారు.

## గణేశ్ నిమజ్జనంలో డిజేపై కేసు నమోదు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

వినాయక నిమజ్జనంలో డిజే వినియోగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన తిరుపతి గణేశ్ నిమజ్జనం సందర్భంగా రాత్రి 11 గంటలకు నిబంధనలకు విరుద్ధంగా డిజే ఉపయోగించారు. దీంతో డిజే పరికరాలను, వవాహనాన్ని స్వాధీనం చేసుకొని ఆపరేటర్ ధీరజ్‌తో పాటు నిర్వహకుడు తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనంలో డిజేకు అనుమతి లేదని ఎవరైనా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బాలస్వామి స్పష్టం చేశారు.

## ఆర్‌కె యూత్ గణపతి లడ్డూ రూ.2.51 లక్షలకు వేలం



లడ్డూను అందుకుంటున్న సుబాష్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** విఘ్నేశ్వరస్వామి చేతిలో పూజలందుకున్న లడ్డూ వేలంలో రూ.2,51,000లు పలికింది. ఘట్‌కేసర్ పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో ఆర్‌కే శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేశున్ని ప్రతిష్ఠించి నిత్యపూజలు చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద వితరణ, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా గణనాధుని చేతిలో పూజలందుకున్న బారీ లడ్డూను నిర్వహకులు బహిరంగ వేలం వేశారు. ఈసందర్భంగా గడ్డం సుబాష్ వేలంలో స్వామి లడ్డూను రూ.2,51,000లకు వేలంలో పాట పాడి దక్కించుకున్నారు. స్వామి లడ్డూప్రసాదాన్ని దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులుల చేతుల మీదుగా సుబాష్‌కు సన్మానం చేసి స్వామి చేతిలోని లడ్డూను అందజేశారు.

**...ఎన్ఎఫ్‌సీనగర్‌లో...**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సాయిసందీప్ రెసిడెన్సీ కాలనీలో జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా గణపతి చేతిలో పూజలందుకున్న లడ్డూను వేలం వేయగా పుల్ల సతీష్ ముదిరాజ్ వేలం పాటలో రూ.83,116లకు కైవసం చేసుకోగా నిర్వహకులు ఆయనకు సన్మానం చేసి లడ్డూప్రసాదాన్ని అందజేశారు.

## డైమండ్, ద్వారకా యూత్‌ల లడ్డూలు యాదగిరి కైవసం



గణపతి లడ్డూను ఎత్తుకున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో రెండు యూత్‌ల గణపతి లడ్డూలను మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ దక్కించుకున్నారు. డైమండ్ యూత్, ద్వారకానగర్ యూత్‌ల అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా 9 రోజుల పాటు నిత్యపూజలందుకున్న గణపతి చేతిలోని లడ్డూను నిర్వహకులు వేలం వేయగా మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ డైమండ్ యూత్ గణేశుని లడ్డూను రూ.70 వేలు, ద్వారకా యూత్ గణపతి లడ్డూను రూ.50 వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈసందర్భంగా నిర్వహకులు ఆయనను సన్మానించి లడ్డూలను అందజేశారు.

## మాజీ వార్డుసభ్యులు అంజయ్యగౌడ్ మృతి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** యంనంపేట్ మాజీ వార్డుసభ్యులు పోలగోని అంజయ్యగౌడ్ అనారోగ్యంతో శనివారం ఉదయం కన్నుమూసారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతున్న ఆయనకు ఇసీఐఎల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. అంజయ్యగౌడ్ ఆరోగ్యం విషమించడంతో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుకొని ఆయన బౌతికఖాయంపై పూలమాళ వేసి నివాళులు అర్పించారు. వార్డుసభ్యులుగా, టిడిపి సీనియర్ నాయకునిగా ఆయన గ్రామానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. అంజయ్య మృతికి సంతాపం తెలిపి ఆయన ఫ్లెక్సీకి పూలమాళ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామస్తులు, బంధువులు, ఆయన మిత్రుల అశ్రునయనాల మధ్య ఆయన కుమారుడు సాయినాథ్‌గౌడ్ దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ వైఎస్ చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, సహకార సంఘం మాజీ చైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, డొంకెన బిక్షపతిగౌడ్, మాజీ సర్పంచులు, మాజీ వార్డుసభ్యులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పురోహితుడు మృతి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి పూజలు ముగించుకొని ఇంటికి వెళ్తున్న ఓ పురోహితుడిని గుర్తుతెలియని వాహనం ఢీకోట్టడంతో తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. ఈనెల 3న రాత్రి వినాయక పూజ చేసి ఎదులాబాద్ వైపు నుంచి ఘట్‌కేసర్‌కు బైక్‌పై వెళ్తున్న మోత్కూరి బండయ్యశాస్త్రీ (45)ని మర్రిపల్లిగూడ సమీపంలోని మూలమలుపు వద్ద అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం డీకొట్టింది. దీంతో ఆయన తల, కడుపుపాటు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం తో పోలీసులు అంబులెన్సులో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆయన పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం బండయ్య శాస్త్రీ మృతిచెందాడు. ఈమేరకు మృతుని తండ్రి భాస్కర్‌శాస్త్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

## గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాధులకు ఘన స్వాగతం

-పాల్గొన్న డిసిపి సిహెచ్ శ్రీనివాస్ ,సిఐ క్యాస్ట్రో



**అత్తాపూర్ సెప్టెంబరు6,ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం అత్తాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తాలో గంగమ్మ ఒడికి నిమర్జనానికి విచ్చేస్తున్న మహాగణపతి మండపాలకు భాగ్యనగర్ ఉపాధ్యక్షులు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమానికి రాజేంద్రనగర్ డిసిపి చింతామణి శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ కాస్ట్రో రెడ్డిలు హాజరై గణనాథులకు స్వాగతం పలికారు.అనంతరం డిసిపి శ్రీనివాస్,సిఐ క్యాస్ట్రోలను మల్లారెడ్డి సన్మానించారు.డిసిపి మాట్లాడుతూ...నిమజ్జనానికి వస్తున్న గణనాథులకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయమని మండపాల నిర్వాహకులు కూడా ప్రశాంత వాతావారణంలో వినాయక నిమజ్జనాన్ని జరుపుకోవాలని అన్ని శాఖల అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మోండ్ర నర్సింహా , ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ ముఖ్య సలహాదారులు కొలన్ సుభాష్ రెడ్డి , మ్యాడం రామేశ్వర్ రావు , మోండ్ర కొమురయ్య , బర్ల మల్లారెడ్డి, కే. హరినాథ్, ఎస్. బీ. హరినాథ్, మ్యాడం మధుసూదన్ ,లక్ష్మీ నారాయణ రెడ్డి, యం. బాలు, ఎస్. భజరంగ్ రెడ్డి, కైల రవీందర్ రెడ్డి, సాబాధ విజయ్, రాజు, బీ. శ్రీనివాస్, ప్రసాద్, సాయి యాదవ్, స్టార్ చిన్న, విశ్వనాథ్ రెడ్డి, అరుణ్ యాదవ్ గురుప్రీత్ సింగ్ మరియు భక్తులు సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి గణేశుడిగా పూజలు అందుకున్న లంబోదరుడు

గణేశుడిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**షాద్‌నగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జై జై గణేశా అంటూ తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న స్వర్ణగిరి గణేశుడిని పలువురు పట్టణ ప్రముఖులు పూజించారు. నిమజ్జనానికి ముందు గణేశుడుని దర్శించుకున్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు పలబట్ల సతీష్, సీనియర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, టీవీ9 శివకుమార్ తదితరులు స్వర్ణగిరి దేవాలయంలో వినాయకుడికి పూజలు చేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు కె.పి, మధురపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, కొత్తపేట వస్పాల్ తదితరులు స్వర్ణగిరి గణేషుడిని దర్శించారు. అద్భుతమైన సిట్టింగులతో అదరగొట్టిన నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ జడ్పిటిసిని అభినందించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



వెంకట్రాం రెడ్డి ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డికి అభినందనలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి. షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత, ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి.వెంకట్ రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఈ. సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన వెంకట్ రాంరెడ్డికి బోకే, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్ రాంరెడ్డి మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కృష్ణ రెడ్డి,షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కొత్తూరు సుదర్శన్ గౌడ్, విరేష్ అప్ప, ఉద్యమకారుడు జాంగారి రవి, కాంగ్రెస్ నేతలు జాకరం చంద్రశేఖర్, గోవర్ధన్ గౌడ్, ముబరక్ ఖాన్, గోపాల్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ యూత్ గణేశ్ లడ్డూ రూ.75 వేలు



లడ్డూ అందుకుంటున్న మల్లిఖార్జున్‌రాజు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ సాయినగర్‌లో గణపతి లడ్డూను బీఆర్ఎస్‌పార్టీ 5వ వార్డు అధ్యక్షులు పొత్కని మల్లిఖార్జున్ రాజు దక్కించుకున్నారు. సాయినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా 9 రోజుల పాటు నిత్యపూజ లందుకున్న విఘ్నేశ్వరస్వామి చేతిలోని లడ్డూను నిర్వహకులు వేలం వేయగా స్థానిక నాయకుడు మల్లిఖార్జున్‌రాజు రూ.75,000లకు కైవసం చేసుకున్నాడు. స్వామి లడ్డూ ప్రసాదం తనకు దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. యూత్ నిర్వహకులు ఆయనను సన్మానించి లడ్డూను అందజేశారు.

### హిందుస్థానీ అవామ్ మోర్చ (ఎస్) కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నర్సింగ్‌రావు




కేంద్రమంత్రి జితన్‌రాంమంజీహీ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న నర్సింగ్‌రావు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

హిందుస్థానీ అవామ్ మోర్చ (సెక్యులర్) కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా చిప్పల నర్సింగ్‌రావు నర్సింగ్‌రావు నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొర్రెములకు చెందిన చిప్పల నర్సింగ్‌రావు తెలంగాణ-దళిత బహుజన ఉద్యమకారుడిగా, మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తూ, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడిగా సేవలందించారు. కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసిన ఆయన దిల్లీలో జరిగిన కాన్సిస్ట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశంలో పాల్గొన్నారు. హెచ్ఏఎం (సెక్యులర్) పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంజీసింగ్ నర్సింగ్‌రావును తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కేంద్రమంత్రి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ మంత్రి జితన్‌రాం మంజీహ, జాతీయ అధ్యక్షులు-బీహార్ రాష్ట్ర మంత్రి డాక్టర్ సంతోష్‌కుమార్ సుమన్‌ల చేతుల మీదుగా నర్సింగ్‌రావు నియాయక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపికి కూటమిగా హిందుస్థానీ అవామ్ మోర్చ (సెక్యులర్) పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఏఎం (ఎస్) జాతీయ ప్రధానకార్యదర్శి సుష్మప్రియదర్శిన, లోక్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మైనారిటీ నాయకుల రక్తదానం



ఇన్సాన్ ఫౌండేషన్ రక్తదాన శిభిరంలో పాల్గొన్న అబ్దుల్‌ఖయ్యూమ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా ముస్లీం సోదరులు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహులైహి జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ మల్లేపల్లిలోని ప్రైమ్‌ఫంక్షన్‌హాలులో క్యాన్సర్, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఇన్సాన్ ఫౌండేషన్ టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మహమ్మద్ ఉస్మాన్‌ఖాన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు వెళ్లి రక్తదానం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఫెరోజ్‌ఖాన్, కాల్వ సుజాత, మాజీ జడ్పీచైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి, హజ్‌కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దీన్, ఏఐసీసీ సభ్యులు బాసిత్‌లతో ఘట్‌కేసర్‌కు చెందిన మైనారిటీ నాయకులు మహమ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్, వాజీద్, మహమ్మద్ రఫీయుద్దీన్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

## గజాననుడికి ఘనంగా వీడ్కోలు

**మనూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయకులను అందంగా అలంకరించిన వాహనాల్లో శనివారం నిమజ్జనానికి భజనలు చేస్తూ, యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తరలించారు. వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకులను మండల పరిధిలోని కమలాపూర్ చెరువుకు తరలించి మరోమారు పూజా కార్యక్రమాలు నిర్వహించి గణేషుడికి బైబై చెబుతూ నిమజ్జనం చేశారు.

## ముసాయిదా ఓటర్‌జాబితా ప్రదర్శన

**కంది, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటరుజాబితాను మండల అభివృద్ధి అధికారి ప్రదర్శించారు. మండలంలో 14 ఎంపిటిసి స్థానాలకు గాను 75 పోలింగ్‌కేంద్రాలు, 37823మంది ఓటర్లు (పురుషులు 18616, మహిళలు 19181, ఇతరులు 26మంది ఉన్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.

## ఎన్నికల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రదర్శన

**-8న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం**

**చౌటకూరు/పుల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
పుల్‌కల్, చౌటకూరు మండలాల ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను శనివారం ఆయా మండలకేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపిడిఓలు ఆనందమేరీ, శంకర్‌లు ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మండల పరిషత్ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాబితాను ప్రదర్శించారు. ఓటర్ల జాబితాలో లోటుపాట్లు, అభ్యంతరాలపై ఈ నెల 8న మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఉదయం 11.30 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని, పార్టీల నాయకులు సమావేశానికి హాజరుకావాలని ఎంపిడిఓలు సూచించారు.

## మండలంలో ఘనంగా రైతు వారోత్సవాలు

**పుల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట, బస్వాపూర్ గ్రామాల్లో భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) ఆధ్వర్యంలో శనివారం రైతు వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బలరామ్ జయంతివేడుకలను పురస్కరించుకుని బికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.యాదగిరిరెడ్డి జెండాను ఆవిష్కరించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ, కుటుంబ సంప్రదాయాలకు ప్రతిబింబమైన బలరామ్ జయంతి వేడుకల సందర్భంగా ప్రతి గ్రామంలో రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరిరెడ్డి పేఒన్నారు. కార్యక్రమంలో బికెఎస్ మండల అధ్యక్షులు జీల మహేష్ బాబుముదిరాజ్, పెద్దారెడ్డిపేట గ్రామశాఖ అధ్యక్షులు శేఖర్, సభ్యులు లక్ష్మయ్య, గంగారాంగౌడ్, బేగరి విష్ణయ్య, ఎర్రగొల్ల రాము, శ్రీశైలం, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలో దీక్షలు స్వీకరించిన గిరిజనులు

**పుల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని విఠల్‌నాయక్ తండాలో గిరిజనులు భవానీమాత సేవాలాల్ మహారాజ్ 21 రోజుల దీక్షలను శనివారం స్వీకరించారు. భవానీ మాత సేవాలాల్ మహారాజ్ మందిరంలో ఆలిండియా బంజారా లంబాడ శక్తిపీఠ్ జాతీయ సహాయ కార్యదర్శి రాథోడ్ విఠల్‌మహారాజ్ ఆధ్వర్యంలో గిరిజనులు దీక్షలు స్వీకరించారు. చేపట్టిన దీక్షలను నిష్టనియమాలతో చేపట్టాలని రాథోడ్ విఠల్‌మహారాజ్ దీక్షాపరులకు సూచించారు. దీక్షలు చేపడితే ఆధ్యాత్మికత పెరుగుతుందని, మానసికంగా ప్రశాంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆర్వి గోవర్ధన్‌నాయక్, మంజునాయక్, ఇస్రానాయక్, జగదీష్, ఆలయ అర్చకులు, ఉమ్మడిమెదక్ జిల్లాలోని ఆయాతండాల దీక్షాపరులు పాల్గొన్నారు.

## ముంగిని సందర్శించిన ఎంపిడిఓ

**న్యాల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముంగి గ్రామాన్ని శనివారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సందర్శించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని బాధ్యులకు సూచించారు. గ్రామంలోని నర్సరీని, పాఠశాలను సందర్శించారు.

## భూభారతి సదస్సులో వారసత్వ అమలు..

**-రామాయంపేట తహసీల్దార్ రజనికుమారి**



పట్టాదారు సర్టిఫికేట్ అందజేస్తున్న తహసీల్దార్ రజనికుమారి

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఒక భూభారతి రెవెన్యూ సదస్సుల వారసత్వం శనివారం అమలు చేయబడిందని రామాయంపేట తహసీల్దార్ రజనికుమారి తెలిపారు. వారసురాలికి పట్టా సర్టిఫికేట్ అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడతూ రామాయంపేట పట్టణానికి చెందిన కోనపురం బాబు అనేవ్యక్తి 26.10.2020న మరణించాడు, వీరిలో ముగ్గురు కుటుంబసభ్యులు ఉన్నారు. కోనపురం మల్లేశం (తండ్రి) 76సంవత్సరాలు, కోనపురం లక్ష్మి (తల్లి) 66 సంవత్సరాలు, కోనపురం నిషావిక (కుమార్తె) 6సంవత్సరాలు. వారికి రామాయంపేట గ్రామంలో ఉన్న సర్వేనెం. 150,151లోని వ్యవసాయ భూమిని మొత్తం 0.0025 ఎకరాలు జిటిఎస్ వరకు కలిగి ఉంది. మరణించిన పట్టాదారుడు రామయంపేటగ్రామంలో ఉన్న సర్వేనెం.150,151లోని వ్యవసాయభూమి ని 0.0925 ఎకరాల జిటిఎస్ మొత్తం కలిగి ఉన్నాడు. తాత, నానమ్మల నిర్ణయంతో మరణించిన పట్టాదారుడి 6సంవత్సరాల కుమార్తె (నిషావిక)కు తాతమ్మతో కలిసి ఉమ్మడివారసత్వం చేయడం జరిగిందని తహసీల్దార్ రజనికుమారి పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల కృషికి అద్దం టిఎల్ఎం మేళా



డిఈవోను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

**నంగునూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్నకృషికి వారు తయారుచేసిన బోధన, అభ్యసన ఉపకరణాల (టిఎల్ఎం)మేళా అద్దం పడుతుందని జిల్లావిద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నతపాఠశాలలో శనివారం మండలస్థాయి బోధన, అభ్యసన ఉపకరణాల మేళాను డిఈవో శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. బోధనోపకరణాలు విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థంచేసుకోవడానికి దోహదంచేస్తాయన్నారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ డిఈవోగా ఎంపికైనా శ్రీనివాస్‌రెడ్డిని మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మండలంలోని గెజిటెడ్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు, నేతలు ఘనంగా సత్కరించారు. నంగునూర్ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనోపకరణాల ప్రదర్శన అకట్టుకుంది. కార్యక్రమంలో ఎంఈవో తగిరెడ్డి దేశరెడ్డి,కాంప్లెక్స్ హెచ్ఎం గొట్టిపర్తి రామస్వామిగౌడ్, గెజిటెడ్ హెచ్ఎం నాగార్జునరెడ్డి, రమేష్,ఉపాధ్యాయసంఘాలనాయకులు పార్థసారథి, మనీష్‌కుమార్,జయపాల్‌యాదవ్, బాలకిషన్, బండారు ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

# కష్టజీవులకు అండ ఎర్ర జెండా

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.మాణిక్యం**


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మాణిక్యం

**కొండాపూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
కష్టజీవులకు అండ ఎర్ర జెండా అనే నినాదంతో మండల కేంద్రమైన కొండాపూర్‌లో శనివారం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.మాణిక్యం పాల్గొని మాట్లాడుతూ నాడు భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తికోసం, చాలామంది ప్రజలు జాగీర్‌దారులకు వ్యతిరేకంగా పోరాటాలుచేసి చాలా మంది అమరులైనారు. వారి ఆశయాలను నెరవేర్చడమే కమ్యూనిస్టు లక్ష్యం. ఎంతో మంది బలి గావించినా గాని వెనుకకు తిరగని కమ్యూనిస్టులు దున్నేవానికే భూమి కావాలని, దొరల గడీలను బద్దలుకొట్టి భూస్వాముల దోపిడీ పీడనకు, వెట్టి చాకిరీకి చరమగీతం పాడుతూ రైతులను కూలీలను ఒక్క తాటికి తీసుకొచ్చి ఉద్యమాలు నడిపింది. ఆరుగాలం కష్టపడి పండించినటువంటి పంటను చేతికి వచ్చిన దశలో పన్నులు కట్టాలని పంటలు తీసుకొని వెళుతుంటే ప్రజల, కష్టజీవుల తరపున ఎదురుతిరిగి నిలబడిపోరాడింది ఎర్రజెండా. దోపిడీ రాజ్యాన్ని, అహంకార దోపిడీ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు కులమతాలకతీతంగా అందరినీ ఐక్యంచేసి పేదలకు భూములు పంచి, పోరాటాలలో 4,500మందిని రక్తతర్పణం గావించినా వెనుకడుగు వేయలేదు మేము. చనిపోయిన మా వారసులు చాలామంది పుట్టుకొస్తారనే చరిత్ర కమ్యూనిస్టుపార్టీకి మాత్రమే ఉంది అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండలకార్యదర్శి కె. రాజయ్య, మండలకమిటీ సభ్యులు బి.నరసింహా రెడ్డి, బాబురావు, ప్రవీణ్, పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా రాయిపల్లి రోడ్డు

**-మరమ్మతులు ఎప్పుడో**


రాయిపల్లి రోడ్డు అధ్వాన్నంగా మారిన దృశ్యం

**మనూర్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలంలోని రాయిపల్లి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో ప్రయాణం సర్కస్ ఫీట్లను తలపిస్తోంది. నారాయణఖేడ్ నుంచి జహీరాబాద్‌కు రాయిపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. జహీరాబాద్ ప్రాంతంవారు మెదక్, సిద్దిపేట పట్టణాలకు వెళ్లాల్సి ఉండటంతో నిత్యం వందలాది వాహనాల రాకపోకలు ఈరోడ్డు గుండానే నడుస్తుంటాయి. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో చినుకుపడితే గొయ్యి ఎక్కడుంతో తెలియక వాహనచోదకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రశాంత ప్రయాణానికి సహకరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చిమ్నాపూర్ గ్రామాన్ని సందర్శించిన డిపిఓ


చిమ్నాపూర్‌లో సెగ్రిగేషన్‌షెడ్‌ను పరిశీలిస్తున్న డిపిఓ సాయిబాబా

**కంది, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిమ్నాపూర్ గ్రామాన్ని శనివవారం జిల్లా పంచాయతీ అధికారి టి.సాయిబాబా సందర్శించి గ్రామంలోని ఆస్తులను (నర్సరీ, శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్)లను పరిశీలించి గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

## కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సర్కార్


నాయకుల ఫ్లెక్సీలకు పాలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
భవననిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భవననిర్మాణ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. చిన్నకోడూరు మండలకేంద్రంలోని అంబేద్కర్‌సర్కిల్ ఎదుట భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం అధ్యక్షులు చెరుకు నారాయణ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, కార్మికశాఖమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి, బిఎస్ఆర్ కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో భవననిర్మాణరంగాల కార్మికులు, కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**-రూ.6.20లక్షలకు 2 లడ్డూలు**


భక్తులకు వేలంలో లడ్డూలను అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
శుక్రవారం సాయంత్రం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రా రెడ్డినగర్ కాలనీలో కొలువుదీరిన గణనాథుడిని గంగమ్మ ఒడికి తరలించారు. నిమజ్జనానికి ముందు వినాయక మండపంలో ఏర్పాటుచేసిన కమిటీలో వేలంపాటలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పోటాపోటీగా వేలంవేశారు. చివరగా విశాల్‌రెడ్డి ఒకలడ్డూను రూ.3లక్షల60వేలకు, రెండవలడ్డూను శ్రీనివాస్‌రెడ్డి సతీమణి వనజ రూ.2లక్షల60వేలకు దక్కించుకున్నారు. లడ్డూలు దక్కించుకున్న భక్తులకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శుభాకాంక్షలు తెలిపి లడ్డూలను అందచేశారు. కార్యక్రమంలో జగన్నాథ్‌రెడ్డి, తిరుమలగౌడ్, చంద్రశేఖర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి బుద్ధిచెప్పాలి..

**-మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి..**

**పెద్దశంకరంపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవానినరసింహచారి, మాజీ ఎంపిటిసి దామోదర్, మాజీ వార్డుసభ్యులు హరికిషన్‌తోపాటు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసంచేస్తుందని విమర్శించారు. స్థానికసంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులు అందరినీ అధికమెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి లక్ష్మీ కుమరేష్, ఆయాగ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మధు


ఉపాధ్యాయుడు మధుకు అవార్డును అందజేస్తున్న బక్కి వెంకటయ్య

**మర్కుక్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సిహెచ్.మధు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టిసిసి భవన్‌లో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హైమావతి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుకు మధుకు మొమెంటోతోపాటు ప్రశంసాపత్రం, అవార్డును అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి శశిధర్‌శర్మ, మర్కుక్‌మండల పిఆర్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు రేబల్లి శ్రీనివాసరావు, తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

**జహీరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికలసంఘం ఆదేశాలమేరకు శనివారం ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరుజాబితాను, పోలింగ్‌కేంద్రాల జాబితాలను మండలపరిషత్ కార్యాలయంతో పాటు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ప్రదర్శించినట్లు ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి తెలిపారు.

# రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం

**-జాతీయ మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జ్ కిశోర్**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్

**హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ అన్నారు. శనివారం పట్టణకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని 22నుండి 16కు తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జివో నెంబర్99ని తక్షణమే సవరించాలన్నారు. మాలల ఉనికికి ప్రమాదంగా ఉన్న జివో ప్రతులను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముందు కాల్చివేయాలని సంఘం నిర్ణయం తీసుకుందని, ఈనెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. ఈనేపథ్యంలోనే 8వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మాలలు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయ ముట్టడికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘంనాయకులు వెంకటస్వామి, జాల శ్రీనివాస్, గంగాధర్, రాజమౌళి, సుమన్, శ్రీనివాస్, యాదగిరి, రమేష్, మురళి తదితరులున్నారు.

## ఇబ్రహింపూర్ మాజీసర్పంచ్ వీర్‌శెట్టిపాటిల్ మృతి

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాజీ చైర్మన్, నాయకులు**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఇబ్రహింపూర్ గ్రామ మాజీసర్పంచ్ వీర్‌శెట్టిపాటిల్ (60) అనారోగ్యంతో శుక్రవారంరాత్రి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరానిలోకాలకు చేరిపోయారు. శనివారం ఇబ్రహింపూర్ గ్రామంలోని వీర్‌శెట్టిపాటిల్ వ్యవసాయ క్షేత్రంలో మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. మాజీసర్పంచ్ మృతిచెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోల నరోత్తం, మాజీ జడ్పిటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, న్యాల్‌కల్, మరియంపూర్ గ్రామల మాజీసర్పంచ్‌లు గిరీష్‌రావుజోషి, శివశంకరయ్యస్వామి, బస్వరాజ్‌పాటిల్, బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు నర్సింహారెడ్డి, ఆయాపార్టీల నాయకులు గార్లపల్లి శివరాజ్, పడకంటి వెంకట్, మల్లయ్యస్వామి, శివర్ధన్‌రెడ్డి, చంద్రన్నపాటిల్, చంద్రశేఖర్‌రెడ్డి, హోతి నాగిశెట్టి, మల్లికార్జున్, సునీల్, నాగన్న, యునూస్‌ఖాన్, ఆనంద్, దుకాణం మల్లికార్జున్ తదితరులు వీర్‌శెట్టిపాటిల్ పార్థివదేహానికి నివాళులు అర్పించగా కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## కార్మికనాయకుడికి మాజీమంత్రి నివాళులు


ఎల్లయ్య మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న తన్నీరు హరీష్‌రావు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమ కారులు, కార్మిక నాయకులు (భెల్ యూనియన్‌కు 9సార్లు ఎన్నికైన) జి.ఎల్లయ్య మృతదేహానికి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శనివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఎల్లయ్యమృతి సమాజానికి తీరనిలోటన్నారు. సాధారణ కార్మికుడిగా ప్రారంభమైన ఎల్లయ్య జీవనం కార్మికసంఘం ఎన్నికల్లో ఉద్దండులను చిత్తుగా ఓడించి కార్మికుల నాయకుడిగా ఎదిగారని గుర్తు చేసుకున్నారు. ఎల్లయ్యకు నివాళులు అర్పించిన వారిలో సంగారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, పటన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, భెల్ యూనియన్ నాయకులు, బిఆర్ఎస్‌నాయకులు, రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌లు పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు.

## బిఆర్ఎస్ పాలనలో నిల్-కాంగ్రెస్ పాలనలో ఫుల్

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
దశాబ్దకాలం పాలించిన బిఆర్ఎస్‌ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికీ రేషన్‌కార్డులు అందచేసిన దాఖలాలులేవని, అదే కాంగ్రెస్‌పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు అందచేస్తున్నామని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలపరిధిలోని ముర్తుజాపూర్‌లో కొత్తగా రేషన్‌కార్డులు మంజూరైనవారికి కాంగ్రెస్‌నాయకులు రేషన్‌కార్డులను అందచేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీచైర్మన్ సిద్దలింగయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు లడ్డూ అందజేత


మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుకు గణేష్‌లడ్డూ అందిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలపరిధి కొర్విపల్లి గ్రామంలో బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్ఠించారు. నవరాత్రులు పూజలు జరిపిన అనంతరం లడ్డూను వేలంవేయగా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈలడ్డూను మెదక్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు శనివారం అందించారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**-నక్క రాములుగౌడ్**

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌కే సాధ్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలుచేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఉన్నారని, బిఆర్ఎస్ పార్టీ దాదాపు పదిసంవత్సరాల పాలనలో ప్రజలకు మేలుచేసిన దాఖలాలు లేవని అన్నారు.

## ఓర్వలేక హరీష్‌రావుపై బురద జల్లుతున్నారు

**-దేవి రవీందర్**


విలేకరులసమావేశంలో మాట్లాడుతున్న దేవి రవీందర్

**గజ్వేల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
హరీష్‌రావును లక్ష్యంగాచేసుకుని కవిత మాట్లాడినమాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శనివారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్, మెంబర్ దగ్గరనుంచి నేటివరకు కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణరాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించి, కెసిఆర్‌కు, పార్టీకి విధేయునిగా నిలిచిన వ్యక్తి హరీష్‌రావు అన్నారు. అలాంటి వ్యక్తిపై కవిత మాట్లాడిన మాటలు రేవంత్‌రెడ్డి, మోడీ మాట్లాడించిన మాటలుగా ప్రజలు అర్థం చేసుకుంటారని అన్నారు. ఒకసారి కెటిఆర్‌పై, మరోసారి జగదీశ్‌రెడ్డిపై, నేడు హరీష్‌రావుపై మీరు మాట్లాడుతున్న మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కెసిఆర్ కూతురుగా మీరంటే గౌరవం ఉండేది. కాని మీ మాటలు కెసిఆర్‌కు, బిఆర్ఎస్‌పార్టీకి నష్టం చేకూర్చేవిధంగా ఉన్నాయని కవితమాటలను ఖండించారు. కార్యక్రమంలో ఆలేటి సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్, రమేష్‌గౌడ్, యావన్నగారి సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిప్రపత్తులతో వినాయక నిమజ్జనాలు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన న్యాల్‌కల్‌తోపాటు మండలంలోని వినాయకులను నిమజ్జనానికి అందంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్ఠించుకుని భజనలు, పాటలు, ఆటలతో తరలించారు. 11రోజులు లంబోదరుడిచేతిలో ఉన్న లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు వేలంపాటలో పోటీపడ్డారు. గజాననుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగియంతో ఆయాశాఖల అధికారులు, భక్తులు ఊపిరిపీల్చుకుని సంతోషం వ్యక్తంచేశారు.